సంపుటి :02 సంచిక :189 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శనివారం 20 , సెప్టెంబర్ 2025

## బాలల సంరక్షణకు సమన్వయంతో పని చేయాలి




వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

## 22న మేడారానికి సీఎం రేవంత్

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి
- పనుల పురోగతిపై సమీక్షించే అవకాశం

02



## బతుకమ్మ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

- సమన్వయంతో పనిచేయాలి
- మహిళలకు ఇబ్బందులు ఉండొద్దు..
- హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్

04



## పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- పెట్ పార్క్, బాల సముద్రం మార్కెట్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి సందర్శన...


04

## పత్తి రైతుల కండ్లల్లో కన్నీళ్లు

కష్టాల్లో నడికూడ మండల రైతులు

ఆర్థిక సంక్షోభంలో పత్తి రైతు కుటుంబం







04

## కాటారంలో సీక్రెట్ అబార్షన్ల దందా..!



- అమాయకులే టార్గెట్ గా నడుస్తున్న తతంగం
- అర్హత లేకున్నా కానిచ్చేస్తున్న వైనం
- అబార్షన్ చేస్తే పదిహేను వేలు ఫీజు ఇవ్వాల్సిందే
- పట్టించుకోని సంబంధిత అధికార యంత్రాంగం

05

- రేపు వేయిస్తంభాల గుడి వేదికగా ఎంగిలిపూల బతుకమ్మ
- రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహణ
- విద్యుద్దీపాల అలంకరణతో ఆలయం కళకళ
- ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి, సురేఖ, సీతక్క, జూపల్లి
- ఏర్పాట్లను పరిశీలించిన హనుమకొండ కలెక్టర్ స్నేహా శబరీశ్
- మహిళా పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు

## గౌరమ్మను కొలిచెదము రారమ్మా !



02

తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పూల పండుగకు వేళైంది. ఆడబిడ్డలు బతుకమ్మను ఎత్తుకుని మురిపెంగా వేడుక జరుపుకొనే సమయం వచ్చేసింది. తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని వేయి స్తంభాల గుడి నుంచే బతుకమ్మ వేడుకలకు అంకురార్పణ జరుగనున్నది. భాద్రపద అమావాస్య సందర్భంగా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు ప్రారంభమవుతాయి. వేడుకలకు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరుకానున్నారు. వేడుకలకు పర్యాటక శాఖ, దేవాదాయ శాఖ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరవుతారనే అంచనాతో పోలీస్‌శాఖ అధిక సంఖ్యలో మహిళా పోలీస్ సిబ్బందితోనే బందోబస్తు చేపట్టనున్నది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

### పూల పండుగకు వేళాయె..



# 22న మేడారానికి సీఎం

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి**

**- పనుల పురోగతిపై సమీక్షించే అవకాశం**

అక్షరదర్బార్, మేడారం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 22న మేడారంలో పర్యటించనున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ శనివారం ఖరారైంది. సీఎంవో నుంచి సమాచారం అందుకున్న ములుగు జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. వచ్చే జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో సమ్మక్క– సారలమ్మ జాతర జరగనున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం జాతర ఏర్పాట్లకు రూ.150 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అలాగే పనుల పురోగతిపై ఆయన సమీక్షించే అవకాశమూ ఉంది.

# బీఆర్ఎస్ నాయకుడి జన్మదిన వేడుకల్లో పుట్ట మధు

అక్షర దర్బార్, కాటారం :కాటారం మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రామిళ్ల రాజు జన్మదిన వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొన్నారు. జన్మదిన కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియచేసాడు.గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం నడుతున్నందున ప్రతీ జన్మదినం రోజు ఓ మొక్కను నాటాలని మొక్కను గిఫ్ట్ గా పుట్ట మధు అందించాడు. కార్యక్రమం లో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, కాటారం యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్,జవ్వాజి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.







# గౌరమ్మను కొలిచెదము రారమ్మా!

- **పూల పండుగకు వేళాయె..**
- **రేపు వేయిస్తంభాల గుడి వేదికగా ఎంగిలిపూల బతుకమ్మ**
- **రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహణ**
- **విద్యుద్దీపాలతో ఆలయం కళకళ**
- **ముఖ్యఅతిథులుగా మంత్రులు పొంగులేటి, సురేఖ, సీతక్క, జూపల్లి**
- **ఏర్పాట్లను పరిశీలించిన హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీశ్**
- **మహిళా పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు**

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :**

తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పూల పండుగకు వేళైంది. ఆడబిడ్డలు బతుకమ్మను ఎత్తుకుని మురిపెంగా వేడుక జరుపుకొనే సమయం వచ్చేసింది. తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని వేయి స్తంభాల గుడి నుంచే బతుకమ్మ వేడుకలకు అంకురార్పణ జరుగనున్నది. భాద్రపద అమావాస్య సందర్భంగా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు ప్రారంభమవుతాయి. వేడుకలకు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరుకానున్నారు. వేడుకలకు పర్యాటక శాఖ, దేవాదాయ శాఖ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరవుతారనే అంచనాతో పోలీస్‌శాఖ అధిక సంఖ్యలో మహిళా పోలీస్ సిబ్బందితోనే బందోబస్తు చేపట్టనున్నది.

**- గిన్నిస్ బుక్ రికార్డు లక్ష్యం..**

**ఈసారి బతుకమ్మ వేడుకలను గిన్నిస్ బుక్ రికార్డుల్లో చేర్చాలని రాష్ట్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో భాగంగా ఈ నెల 29న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో భారీ స్థాయిలో బతుకమ్మ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించింది. 63 అడుగుల ఎత్తైన బతుకమ్మను ఏర్పాటు చేసి, పది వేల మంది మహిళలతో వేడుక నిర్వహించనున్నది.**

**- తొమ్మిదిరోజుల పాటు..**

పండగ ప్రారంభం రోజు మహిళలు చిన్న బతుకమ్మలను తయారుచేసి నువ్వులు, బియ్యం పిండి ముద్దలు నైవేద్యంగా సమర్పిస్తారు. దీనిని ఎంగిలి పూల బతుకమ్మ అంటారు. రెండో రోజు అటుకుల బతుకమ్మ. ఈ రోజు మహిళలు అటుకులు నైవేద్యంగా సమర్పిస్తారు. పచ్చి అటుకులు బెల్లం నువ్వులు కొబ్బరి పల్లీలు వంటి పదార్థాలతో తయారుచేసిన ప్రసాదం బతుకమ్మకు సమర్పిస్తారు. మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ. మహిళలు ఉడికించిన పప్పును నైవేద్యంగా సమర్పించి బతుకమ్మలను  ఆటపాటలతో కొలుస్తారు. నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ. మహిళలు నాన (తడి) బియ్యం నైవేద్యంగా సమర్పిస్తారు. ఐదో రోజు అట్ల బతుకమ్మ. వేడుకల్లో భాగంగా అట్లు (దోశలు) నైవేద్యంగా సమర్పిస్తారు. ఆరో రోజు అలిగిన బతుకమ్మ. ఈ రోజు బతుకమ్మకు ఎలాంటి నైవేద్యం సమర్పించరు. అలిగిన బతుకమ్మ అనేది బతుకమ్మ పండుగలో అమ్మవారిని ఓదార్చే సందర్భాన్ని సూచిస్తుంది. ఏడో రోజు వేపకాయ బతుకమ్మ. వేడుకల్లో భాగంగా ఏడవ రోజు వేపకాయలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఎనిమిదవ రోజు వెన్న ముద్దల బతుకమ్మ. మహిళలు బతుకమ్మకు వెన్న ముద్దలను నైవేద్యంగా సమర్పిస్తారు. తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ. మహిళలు పులిహోర పెరుగన్నం కొబ్బరి అన్నం బెల్లం అన్నం నిమ్మకాయ అన్నం చెక్కర పొంగలి వేరు మిరియాల అన్నం ఇవన్నీ కలిపి, వివిధ రకాల నైవేద్యాలతో కూడిన ప్రసాదాలను సద్దులు కట్టి బతుకమ్మలను సాగనంపుతారు.

**- ఏర్పాట్ల పరిశీలన**

వేయి స్తంభాల ఆలయంలో బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను శనివారం హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీ షేక్ సలీమాను ఏర్పాట్లపై ఆరా తీశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొననున్నందున మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాలన్నారు. హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# వీడిన డెత్ కేస్ మిస్టరీ..!

- **మద్దులపల్లి అటవీ ప్రాంతంలో యువకుడి మృతి కేసులో ఆరుగురు వేటగాళ్ల అరెస్ట్**
- **విద్యుత్ తీగలు తగలడంతోనే మృత్యువాత పడ్డట్లు నిర్ధారణ**
- **వివరాలు వెల్లడించిన కాటారం డీఎస్పీ సూర్యనారాయణ**

అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గ తేడాది ఓ యువకుడు అనుమానదస్పద రీతిలో మృత్యువాత పడ్డాడు. డెత్ కేసు మిస్టరీగా మారడంతో మృతికి గల కారణాలపై ఏడాదికాలంగా కాళేశ్వరం పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేపడుతుండగా తాజాగా ఆ కేసు ను చేదించారు. ఆ యువకుడి మృతికి వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలే కారణమని తేల్చారు.ఈ కేసుకు సంబంధించి  శనివారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి వివరాలను వెల్లడించారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన దుర్గం ప్రవీణ్ (29) తన అమ్మమ్మ గారింటికని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామానికి నడుచుకుంటూ వస్తుండగా గతేడాది మే నెల 31వ తేదినా బల్జాపూర్ అటవీ శివారులో అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు.ఈ నేపథ్యంలో అప్పటి నుండీ పోలీసులు దర్యాప్తు  చేపడుతుండగా ఇటీవల అటవీ ప్రాంతంలో అనుమానస్పదంగా సంచరిస్తున్న మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన చకినారపు సంతోష్, వేల్పుల నాగరాజు, కొరాళ్ల శేఖర్,చకినారపు బాపు, వేల్పుల సురేష్, చక్కెర శ్రీనివాసులు అనే ఆరుగురు వ్యక్తులు పోలీసులకు తారసపడ్డారు. దీంతో తమదైన శైలిలో పోలీసులు ఆరా తీయగా గత కొన్నేళ్లుగా విద్యుత్ తీగలు అమర్చుతూ వన్యప్రాణుల వేటకు పాల్పడుతున్నామని గతేడాది తాము అమర్చిన విద్యుత్ తీగలకే దుర్గం ప్రవీణ్ సైతం మృతి చెందాడని నిందితులు తమ నేరాన్ని ఒప్పుకున్నట్లుగా డీఎస్పీ వెల్లడించారు. వెంటనే నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్టు డీఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తమాషా రెడ్డి ఉన్నారు.

# రైతులను ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

అక్షర దర్బార్, పరకాల: యూరియా కోసం వెళ్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన పులిగిల్ల గ్రామ రైతు కళ్యాణపు రాజమొగిలిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు. టోకెన్ వ్యవస్థలో గజిబిజి కారణంగా రైతులు ప్రమాదాలకు లోనవుతారని, బిఆర్ఎస్ పాలనలో ఎరువులు, విత్తనాల కొరతలేమని, కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. రైతులకు ఎల్లప్పుడూ బిఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దూరిశెట్టి చంద్రమౌళి, పులిగిల్ల మాజీ సర్పంచ్ పాలకుర్తి సదానందం, ఇతర నేతలు పాల్గొన్నారు.







# డాక్టర్ కాబోతున్న ఆటో డ్రైవర్ కూతురు...

**ప్రాథమిక విద్య శ్రీ వేద స్కూల్లో పూర్తి..**

అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా పెద్దకొడపాక గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మంద సుమలత సదయ్య కూతురు మంద ఉపాసన భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఉపాసన తండ్రి ఆటో నడుపుతూ, తల్లి దినసరి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. చదువుపై ఆసక్తి ఉన్న కూతురి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడుతూ చదివించారు. తల్లిదండ్రుల శ్రమను అర్థం చేసుకున్న ఉపాసన పట్టుదలతో చదివి వైద్య విద్యలో ప్రవేశం సాధించింది. ఉపాసన తన ప్రాథమిక విద్యను పెద్ద కొడపాకలోని శ్రీవేద స్కూల్లో నాలుగో తరగతి వరకు పూర్తి చేసి, ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు తెలంగాణ గురుకుల పాఠశాలలో చదివింది. చివరికి ఎంబీబీఎస్ సీటు సాధించి తల్లిదండ్రుల కలను సాకారం చేసింది. ఉపాసన విజయాన్ని పెద్దకొడపాక గ్రామ ప్రజలు అభినందిస్తూ, ఆమె భవిష్యత్తు చదువులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఉపాసన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా  పనిచేస్తానని తెలిపారు.

# బాలల సంరక్షణకు సమన్వయంతో పని చేయాలి

*** వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**





అక్షరదర్బార్, హనుమకొండ: బాలల సంరక్షణ కోసం ప్రభుత్వ విభాగాలన్ని సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపు నిచ్చారు. ఇటీవల ముగిసిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతను విజయవంతంగా నిర్వర్తించడంతో సిబ్బంది అభినందన సభను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ ప్రాంగణంలో  ఏర్పాటు చేశారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్, ఇతర ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత విజయవంతానికి కృషి చేసిన అధికారులకు పోలీస్ కమిషనర్ ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది చిన్నారులను చాకిరీ నుంచి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు.

# సెలవుల్లో ఉపాధ్యాయులను వేధిస్తే సహించేది లేదు

**–టీచర్స్ ఫోరమ్**



అక్షర దర్బార్, హనుమకొండ : దసరా సెలవులు ప్రకటించినా, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు వర్క్‌షాప్, ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బలవంతంగా స్కూల్‌కు రమ్మని ఆదేశిస్తున్నాయని, ఇలాంటి వేధింపులను సహించబోమని టీపీటీఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునిల్‌కుమార్ హెచ్చరించారు. రాకపోతే జీతాలు ఆపేస్తామంటూ బెదిరిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విద్యాశాఖ అధికారులను కోరారు. "ఇకముందు ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టిన పాఠశాలల ముందు ధర్నా చేస్తాం. అవసరమైతే గుర్తింపు రద్దు అయ్యే వరకు పోరాడతాం" అని స్పష్టం చేశారు.



# మాజీ ఎమ్మెల్యే చర్చకు రండి.. కబ్జాకారులు ఎవరో తేల్చుదాం..!

**- స్థాయి దిగజారి మాట్లాడడం సిగ్గుచేటు**

**- రాజకీయ లబ్ధి కోసం హడావుడిగా శంకుస్థాపన వేశారు**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**

అక్షర దర్బార్, శాయంపేట : "నాపై వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని కొందరు కావాలనే ఆరోపణలు చేస్తున్నారు. 40 ఏళ్ల క్రితం మా తండ్రి కొన్న భూమిపై వివాదం సృష్టించడం రాజకీయ అజ్ఞానం" అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం మైలారం చెరువు కట్టపై మండల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తాజాగా తనపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఆయన, అనుభవజ్ఞుడైన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తన అనుచరుల మాటలు విని దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. "మీరు 2021లో గోవిందాపూర్ శివారులో అతి తక్కువ ధరకే 10–15 ఎకరాల భూమిని ఆక్రమించలేదా? మీరు చేస్తే సంసారం, ఎదుటివారు చేస్తే వ్యభిచారం ఎందుకు?" అని ప్రశ్నించారు.

## చెరువు కట్ట రోడ్డు పనులపై

రోడ్డు పనులు నియమానుసారం జరుగుతున్నాయని, తనకు ఎలాంటి అభ్యంతరం లేదని బుచ్చిరెడ్డి తెలిపారు. తనపై కావాలనే ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు.

## స్మశానవాటిక భూమి వివాదంపై

దళితుల వద్ద గతంలో చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములను కూడా వివాదాస్పదం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఆ భూములకు అగ్రిమెంట్ పత్రాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. "నేను భూములు ఆక్రమించుకున్నానని ఆరోపిస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు చలివాగు ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో ఆక్రమించిన భూములపై కూడా సర్వే జరిపిద్దాం. ఎవరు కబ్జా చేస్తే వారు భూములు వదిలేయాలి" అని సవాల్ విసిరారు.

## వంతెన శిలాఫలకాలపై వ్యాఖ్యలు

"2023లో రాజకీయ లబ్ధి కోసం హడావిడిగా వంతెన శంకుస్థాపన చేశారు. నిధులు తెచ్చింది మా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు. అప్పటి, ఇప్పటి జీఓలు సాక్ష్యాలుగా ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై మాట్లాడితే మంచిది కానీ వ్యక్తిగత విమర్శలు చేస్తే మిమ్మల్నే వెనక్కి నెడతాయి" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, బోనపెల్లి రఘుపతి రెడ్డి, చిందం రవి, పెద్ది రెడ్డి రాజిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, హైదర్ కుమారస్వామి, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నేతలే అసలైన దొంగలు

**చిట్యాలలో బీఆర్ఎస్ నేతల ధర్నా**



అక్షర దర్బార్, చిట్యాల: అక్రమ ఇసుక రవాణా వెనుక అధికార కాంగ్రెస్ నాయకులే ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, ఆయన సతీమణి గండ్ర జ్యోతి, తదితరులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, టేకుమట్ల బీఆర్ఎస్ నాయకుల అరెస్టును నిరసించి, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. "అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన నాయకులే అర్ధరాత్రి అడ్డు లేకుండా ఇసుకను తరలించడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చిట్యాల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, ఉపాధ్యక్షులు కాట్రేవుల కుమార్, ఏరుకొండ రాజేందర్ గౌడ్, మడికొండ రవీందర్రావు, చిలుమల రమణాచారి, బైరం భద్రయ్య, ఏలేటి రాజు, పర్లపెల్లి భద్రయ్య, కొండ కృష్ణ, పీసరి సురేష్, పోశాల రాజు, చిలుమల రాజేష్, బుర్ర నాగరాజ్, శ్రీశైలం ప్రభాకర్, రమేష్, వల్లబోజుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండగ తేదీలను ప్రకటించిన పరకాల మున్సిపల్ కమిషనర్



అక్షర దర్బార్, పరకాల: తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ఆదరణ కలిగిన బతుకమ్మ మరియు దసరా పండుగలను పరకాల పట్టణం నిర్వహించు తేదీలను మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ పత్రిక ముఖంగా ప్రకటించారు.
కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 21న (ఆదివారం) ఎంగిలిపూల బతుకమ్మ, సెప్టెంబర్ 29న సద్దుల బతుకమ్మ,అక్టోబర్ 2న విజయదశమి వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లి గౌరి (బతుకమ్మ) ఆరాధనతో పాటు, మహిళల ఏకత్వం, సహకారం, మరియు ప్రకృతి పట్ల గౌరవాన్ని ప్రతిబింబించేలా ఉంటాయి. నగర ప్రజలందరూ ఆనందంగా, సమూహభావంతో ఈ పండుగలను జరుపుకోవాలని కోరుతూ, ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.



# బాలాజీలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

అక్షర దర్బార్, నర్సంపేట : పట్టణంలోని అక్షర ద స్కూల్ మరియు బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు శనివారం ఘగంగా నిర్వహించారు. విద్యార్థులంతా నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి కోలాటలతో అంగరంగ వైభవంగా వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ వనజ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలు అత్యంత ఆసక్తిగా జరుపుకునే వేడుక బతుకమ్మ అన్నారు. ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల ట్రెజరర్ ట్రెజరర్ వనజ, ప్రిన్సిపల్ జ్యోతి భవాని, ఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# నూతన తహసీల్దార్ ను కలిసిన రేషన్ డీలర్లు

అక్షర దర్బార్ శాయంపేట : నూతనంగా శాయంపేట మండల తాహాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టినటువంటి ఆర్.ప్రవీణ్ కుమార్ ను శాయంపేట మండల రేషన్ డీలర్లు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సామల మల్లయ్య , మండల ప్రధాన కార్యదర్శి అమ్మ అశోక్ ఆధ్వర్యంలో శాలువతో సన్మానించి పూల బొకే ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రభావతి, ఆర్ ఐ, డీలర్లు పాల్గొన్నారు.

# 'బతుకమ్మ' ఏర్పాట్లు పరిశీలన

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీ షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొననున్నందున



మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాలన్నారు. హనుమకొండ ఏసీపీ నరసింహారావు అధికారులు పాల్గొన్నారు.



# పత్తి రైతుల కండ్లల్లో కన్నీళ్లు

- కష్టాల్లో నడికూడ మండల రైతులు
- ఆర్థిక సంక్షోభంలో పత్తి రైతు కుటుంబం

అక్షరదర్బార్, పరకాల: గత ఏడాది మిర్చి పంట నష్టంతో విసిగిపోయిన నడికూడ మండల రైతులు ఈ సంవత్సరం ఆశగా వేసిన పత్తి పంట కూడా ప్రకృతి కన్నెర్రతో దెబ్బతింది. ఈ నెలలో కురిసిన అకాల వర్షాలతో పత్తి కాయలు మురిగిపోయి రాలిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యారు. వర్షం వల్ల పత్తి పూత మూడు సార్లు రాలిపోయిందని, కాయలు నల్లగా మారి కుళ్లిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. పత్తి మొక్కలు జాలుతో చనిపోతున్నాయని, పంట పూర్తిగా దెబ్బతినడంతో ఈ పంటపై పెట్టిన పెట్టుబడి కూడా చేతికి వచ్చే అవకాశం లేదని ఆవేదన చెందుతున్నారు.

**- గతేడాది మిర్చి, ఈ ఏడాది పత్తి నష్టం**

గత ఏడాది నడికూడ మండలంలో దాదాపు 2000 ఎకరాల్లో మిర్చి వేసిన రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఈ ఏడాది మిర్చి పంటల సాగు విస్తీర్ణం తగ్గించి 8,865 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. కానీ ఈ సారి కూడా ప్రకృతి ఏమాత్రం కరుణించలేదు. రైతులకు వరుసగా ఎదురవుతున్న నష్టాలతో రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి.





**- అకాల వర్షం, యూరియా కొరత..**

ఎకరానికి సగటున రూ.50,000 పెట్టుబడి పెట్టినట్లు రైతులు చెబుతున్నారు. కానీ నాటిన పంట చేతికి రావడం లేదు. విత్తనాలు, ఎరువులు, దుక్కిదున్ని ఖర్చులన్ని చేసిన రైతులు ఇప్పుడు పండుగల సమయంలో లబోదిబోమంటున్నారు."ఇన్ని ఖర్చులు పెట్టాం. కాని చేతికి ఏమి రావడం లేదు. పిల్లలకు కొత్త దుస్తులు కొనడానికి కూడా రూపాయి లేదు" అంటూ ఓ రైతు కంటతడి పెట్టారు.

**- ప్రభుత్వం స్పందించాలి : వరికెల కిషన్ రావు**



**రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికల కిషన్ రావు ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. "అకాల వర్షా లతో నష్టపోయిన పత్తి రైతులకు క్వింటాల్ కు కనీసం రూ.15,000 మద్దతు ధర ఇవ్వాలి, నష్ట పరిహారం కూడా ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు.అంతేగాక, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతుకు మద్దతుగా వ్యవసాయ విధానాలు తీసుకురావాలని, మిర్చి, వరి రైతులను కూడా ఆదుకోవాలని అన్నారు.**

# పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- పెట్ పార్క్, బాల సముద్రం మార్కెట్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి సందర్శన...

అక్షరదర్బార్, హనుమకొండ: పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ చేసేలా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ పరిధి బాలసముద్రంలోని పెట్ పార్క్ తో పాటు మార్కెట్ ప్రాంతంలో కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ చెత్త సేకరణ వాహనాలకు టైం షెడ్యూల్ ను ఏర్పాటు చేసి సూచించిన సమయానికి వాహనాలు వచ్చి చెత్తను సేకరించే విధంగా స్ట్రీమ్ లైన్ చేయాలని, వీధి వ్యాపారులు వ్యాపారాలు చేసుకొని వెళ్లి పోయే క్రమంలో పోగైన చెత్త వ్యర్థాలను అలాగే వదిలి వెళ్ళిపోకుండా గార్బేజ్ లో వేసి వెళ్ళే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రైన్ ల నుంచి తొలగించిన



వ్యర్థాలను 24 గంటల్లోగా తొలగించాలని, బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద మొత్తంలో పూలను వినియోగిస్తారని, మిగిలి పోయిన పూల వ్యర్థాలను సేకరించడం కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి సేకరించి ఆ ఉత్పత్తులతో కంపోస్టు ఎరువు తయారు చేసేలా చూడాలని పేర్కొన్నారు. బాలసముద్రం మార్కెట్ లో ఉత్పత్తి అయ్యే కూరగాయల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, మార్కెట్ పక్కన గల రోడ్డు సమస్యపై టౌన్ ప్లానింగ్ అధికారులు రిపోర్ట్ అందజేయాలని కమిషనర్ అన్నారు.

# పెన్షన్లు పెంచాలి

అక్షర దర్బార్, శాయంపేట : వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య, గీత, చేనేత వంటి వర్గాలకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం శాయంపేట గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు అయినా హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. వికలాంగుల పెన్షన్ రూ.4 వేల నుండి రూ.6 వేలకు, వృద్ధాప్య పెన్షన్ రూ.2 వేల నుండి రూ.4 వేలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షుడు మామిడి కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అరికిళ్ల దేవయ్య, తుడుం వెంకటేష్, మామిడి భాస్కర్, మారేపల్లి చిరంజీవి, ఎర్ర తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జలుగూరి మహేష్, సామల భాస్కర్, గన్నారం సుజిత్, బూర లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## పింఛన్లు పెంచాలని గ్రామపంచాయతీల ముట్టడి

అక్షర దర్బార్, కాటారం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు కాటారం మండలానికి చెందిన వికలాంగులు, వృద్ధులు, వితంతువులు గ్రామపంచాయతీలను ముట్టడించి వినతి పత్రాలు అందజేశారు. కాటారం ఎమ్మెల్యే ఎమ్మెల్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ నాయకత్వంలో జరగిన కార్యక్రమంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టాలని, పెరిగిన ధరల కారణంగా భవిష్యత్తు లో సమస్యలకు లోనైన వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పింఛన్లు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో వారిచ్చే ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్పుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులు శంకరన్న, జంగిల్ శ్రీనివాస్, రాజు, దేవరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్లలో ఉద్రిక్తత

అక్షర దర్బార్, టేకుమట్ల: టేకుమట్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మళ్లీ రాజకీయ వేడి చెలరేగింది. ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు దిష్టిబొమ్మల దహనానికి పూనుకోవడంతో, పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.



గతంలో చోటుచేసుకున్న కాంగ్రెస్–టీఆర్ఎస్ ఘర్షణలను దృష్టిలో ఉంచుకొని ఈసారి పోలీసులు ముందస్తు చర్యలకు దిగారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు కట్టుదిట్టం చేశారు.

## ఎంసీపీఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ సతీమణి మృతి

అక్షర దర్బార్, నర్సంపేట : ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ సతీమణి నర్ర విద్యులత అనారోగ్యంతో మృతి చెందారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, గోనె కుమారస్వామి, ఎన్.రెడ్డి, హంసారెడ్డి, మంద రవి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, నగర కార్యదర్శి మాలోత్ సాగర్, సుంచు జగదీశ్వర్, వంగల రాగసుధ, కనకం సంధ్య, నాగేల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, మాస్ సావిత్రి, గడ్డం నాగార్జున, ముక్కెర రామస్వామి, కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# కాటారంలో సీక్రెట్ అబార్షన్ల దందా..!

- అమాయకులే టార్గెట్ గా నడుస్తున్న తతంగం
- అర్హత లేకున్నా కానిచ్చేస్తున్న వైనం
- అబార్షన్ చేస్తే పదిహేను వేలు ఫీజు ఇవ్వాల్సిందే
- పట్టించుకోని సంబంధిత అధికార యంత్రాంగం



అక్షరదర్బార్, కాటారం: కాటారం మండల కేంద్రంగా ఓ సీక్రెట్ అబార్షన్ల రాకెట్ గుట్టుగా సాగుతోంది. అన్యంపుణ్యం తెలియని నిరుపేదల ప్రాణాలను పణంగా పెట్టి కొందరు ప్రైవేట్ హాస్పిటల్ల నిర్వాహకులు 'పైసా' చిక ఆనందం పొందుతున్నారు. దీంతో సదరు ఆసుపత్రుల్లో చిన్ని ప్రాణాలను కడుపులోనే చిదిమేస్తూ అబార్షన్ల దందాను తెరలేపి కాసులు కురిపించుకుంటున్నారు. పేరుకు ప్రథమ చికిత్స నిలయాలుగా విరాజిల్లుతుండగా లోలోపల మాత్రం అబార్షన్ల సీక్రెట్ దందా గుత్తుచప్పుడు కాకుండా చలామణి అవుతున్నట్లుగా సమాచారం. అంతేకాకుండా పెళ్లికాని యువతులకు సైతం అబార్షన్లు చేస్తూ క్యాష్ చేసుకుంటున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఒక్కో అబార్షన్ కు గాను రూ.15 వేల నుండి రూ.20 వేల చొప్పున ఓపెన్ గానే ఫీజులు వసూళ్లు చేస్తున్నట్లుగా ఇన్ఫర్మేషన్. కాగా ఈ తతంగాన్ని కాస్తా పట్టించుకోవాల్సిన సంబంధిత అధికార యంత్రాంగం నిద్రావస్థను వీడకపోవడంతో కొన్నేళ్లుగా కాటారం మండలకేంద్రంలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ దందా మూడు స్కానింగ్ రిఫర్లు ఆరు అబార్షన్లుగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

### - అర్హత లేకున్నా అర్హతకు మించి వైద్యం

కాటారం మండల కేంద్రంలోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల వ్యవహారం ప్రజల ప్రాణాలకు చెలగాటంగా మారింది. ఆయా ప్రైవేట్ ఆసుపత్రుల్లో కొందరు వ్యక్తులు పెద్ద పెద్ద అక్షరాలతో అసిస్టెంట్ ఎంబీబీఎస్ డాక్టర్లమని పెద్ద పెద్ద అక్షరాలతో బోర్డులు ఏర్పాటు చేసి పేద ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఇక అబార్షన్ల విషయానికొస్తే ఒకరిద్దరు తాము ఎంబీబీఎస్ డాక్టర్ల మేనని మహిళా సంబంధిత అన్ని రకాల వైద్య సేవలు మేం అందిస్తామని నమ్మబలికి పేద ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారన్నదీ బహిరంగ రహస్యమే. ఇటీవల కాటారం మండల కేంద్రానికి కూతబెట్టి దూర గ్రామానికి చెందిన మహిళకు అబార్షన్ చేయగా మహిళకు వికటించడంతో తీవ్ర అనారోగ్యానికి గురైంది. విషయం కాస్తా ఆ నకిలీ గైనిక్ డాక్టర్ కు చెప్పడంతో కంగారు పడ్డ సదరు డాక్టర్ సీక్రెట్ ఆసలైన గైనకాలజిస్ట్ ను రప్పించిగా క్రిటికల్ అబార్షన్ చేయించినట్లు సమాచారం. అలాగే మహిళలకు సంతాన, వ్యక్తిగత సమస్యలకు స్కానింగ్ అవసరమవుతుండగా భూపాలపల్లిలోని స్కానింగ్ సెంటర్ తో ఒప్పందం కుదుర్చుకొని ఫిఫ్టీ ఫిఫ్టీగా తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఎవరైనా పెషేంట్ కు సమస్య తిరగబడి అనారోగ్యం బారిన పడితే పెద్ద డాక్టర్ ను మా వద్దకు పిలుస్తున్నామని అందుకు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని గైనకాలాజిస్ట్ ను పిలిపించి సేవలు అందుస్తున్నట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇందుకు గానూ ఆ పేద రోగుల నుండే పెద్ద మొత్తంలో డబ్బులు గుంజడం గమనార్హం.

### - కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

కాటారంలో అర్హత లేకుండా గైనిక్ సేవలు అందిస్తున్న ఫేక్ డాక్టర్ల భరతం పట్టాల్సిన సంబంధిత అధికార యంత్రాంగం కనీసం ఇటువైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు నామమాత్రంగా తనిఖీలు నిర్వహించామా వెళ్ళిపోయామా అనే చందంగా వారి విధులు నిర్వర్తిస్తుండడంతో మాకు ఏది అడ్డంటూ ప్రైవేట్ ఆస్పత్రులు రెచ్చిపోతున్నాయి. కాటారం మండల కేంద్రంలో పుట్టగొడుగుల ప్రైవేట్ ఆస్పత్రులు వెలుస్తున్నప్పటికీ సంబంధిత యంత్రాంగం చూస్తూ చూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఈ ప్రైవేట్ ఆస్పత్రుల నుండీ నెల నెల చొప్పున గౌరవ వేతనాల రూపంలో సదరు సంబంధిత అధికారులకు జమ అవుతున్నాయని అందుకే పట్టించుకోవట్లేదంటూ సామాజిక దృక్పథం కలిగిన పలువురు చురకలు అంటిస్తున్నారు.



## కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు – పద్మ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, అధికారులు వేదమంత్రోచ్చరణల నడుమ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు శ్రీ ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఫణీంద్ర శర్మ వారి అర్చక బృందం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం వేద ఆశీర్వచనం వేదికపై ఫణీంద్ర శర్మ అయ్యవారు శేష వస్త్రాలతో ఎమ్మెల్యే దంపతులకు సన్మానం చేసి ఆశీర్వదించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఫోర్జరీ పత్రాలు సృష్టించి భూమిని ఆక్రమించుకున్న వ్యక్తుల అరెస్ట్

అక్షర దర్బార్ శాయంపేట : ఫోర్జరీ పత్రాలు సృష్టించి భూమిని ఆక్రమించుకున్న వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు శాయంపేట ఎస్ఐ. జె పరమేశ్వర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కొప్పుల గ్రామ శివారులోని అడిదల మల్లారెడ్డికి వారసాత్వాంగా సంక్రమించిన భూమిలోనుండి 14 గుంటల భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి కొప్పుల గ్రామస్థుడు దేవు ఉప్పలయ్య కుమారులు వెంకటయ్య, సాంబయ్య, రాజయ్య ఆక్రమించుకున్నారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.

## తాడిచెర్లలో రేపు ఉచిత వైద్య శిబిరం

అక్షర దర్బార్ మల్హర్ : చంద్రుపట్ల అనసూయమ్మ చారిటెబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తాడిచెర్లలో రేపు ఆదివారం రెనీ హాస్పిటల్ మంథని, రుద్ర, సత్యం బాబు పిల్లల హాస్పిటల్ గోదావరిఖనిలచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనట్లుగా ట్రస్ట్ డైరెక్టర్ బండ శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో చిన్న పిల్లల, ఎముకల, షుగర్, బీపీ తదితర వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు

## ఎంజేపీటీలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో గల మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి వదిన మల్లయ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను సంస్కృతి, సాంప్రదాయాల గురించి విద్యార్థులు వివరించారు.ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## సీఎం, ఎమ్మెల్యే దిష్టి బొమ్మలకు శవయాత్ర

భూపాలపల్లి, సెప్టెంబర్ 20 (అక్షర దర్బార్) : అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన, పిచ్చి ప్రేలాపనలను ఖండిస్తూ బిఆర్ఎస్ నేతలు శనివారం భూపాలపల్లి పట్టణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో జిల్లా, మండల నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ముందు సీఎం రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దిష్టి బొమ్మలకు శవయాత్ర నిర్వహించి దహన సంస్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల



అధ్యక్షుడు సట్ల రవి మాట్లాడుతూ, టేకుమట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూపాలపల్లి నేతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఇసుక మాఫియా డాన్‌లను ప్రచారం చేస్తూ ప్రజలలో భయసృష్టిస్తున్నారని అన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915